# సిసిలియన్ ఎడ్వంచర్



MVS PUBLICATIONS

మధుబాబు

# సిసిలియన్ ఎడ్వెంచర్

(షాడో స్పై ఎడ్వెంచర్)

రచన:

మధుబాబు

*© Author*
*© Madhu Baabu*
*This digital book is published by -*

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photo-copying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# సిసిలియన్ ఎడ్వెంచర్

వరండాలో వున్న ఆఖరి బార్లీ గింజల మూటను కూడా ట్రక్కు మీదికి చేర్చి చేతులు దులుపుకున్నాడు యాస్పెల్. "డాడీ, వచ్చేటప్పుడు నా బొమ్మ మాట మరిచిపోవద్దు" హెచ్చరించింది వరండా మెట్లమీద కూర్చుని వున్న అతని కూతురు నాన్సీ.

"తప్పకుండా తెస్తానమ్మా" అంటూ ట్రక్కు ఎక్కాడు యాస్పెల్. కూతురికి టాటా చెపుతూ స్టార్ట్ చేసి రోడ్డు మీదికి పోనిచ్చాడు.

అక్కడికి వంద మైళ్ళ దూరంలో వుంది 'మెస్సినా' పట్టణం. ఎగుడు దిగుడులతో నిండివున్న ఆ మట్టి రోడ్డు మీద గంటలకు పాతికమైళ్ళ వేగం కంటె ఎక్కువ పోవటానికి వీలులేదు. ఎలా లేదన్నా పట్టణాన్ని చేరుకునే సరికి పన్నెండు గంటలు దాటుతుంది. బార్లీ మూటల్ని మార్కెట్ కి చేర్చే సరికి మరో రెండు మూడు గంటలు ఆ తర్వాత నాన్సీకి బొమ్మలు కొనాలి.

గ్రీన్ కలర్ గౌను రెడ్ ఫ్లవర్ కుట్టిన సాక్సు , కర్లీ హెయిర్ వున్న బొమ్మే కావలని చెప్పింది అతని కూతురు, మెస్సినా పట్టణంలో వున్న షాపు లన్నిటినీ గాలించైనా సరే ఆ బొమ్మను సంపాదించి తీరాలి. ఆ తరువాత తన భార్యకు ఒక పెటీకోట్.....

దారికి అడ్డుగా నిలబడివున్న ఒక జీప్ని చూసే సరికి యాస్పెల్ ఆలోచనలు అర్ధాంతరంగా అంతం అయ్యాయి. హారన్ మ్రోగిస్తూ బ్రేకుల మీద కాలు వేశాడు.

జీప్ చాటునుంచి యివతలకు వచ్చి చేతులు ఎత్తారు నలుగురు వ్యక్తులు.

"ఇంజన్ కొంచెం ట్రబుల్ యిస్తోంది. మీ దగ్గర టూల్ బాక్స్ వుంటే యిస్తారా? ప్లీజ్'' అంటూ ముందుకు వచ్చారు యిద్దరు వ్యక్తులు.

ట్రక్కును రోడ్డు ప్రక్కకు తీసుకుపోయి ఇంజన్ ఆఫ్ చేశాడు. యాస్పెల్ సీటు క్రింద వున్న టూల్ బాక్స్ ని యివతలికి లాగుతూ క్రిందికి వదిలి దిగాడు.

మరుక్షణం - పిడుగుపాటులా తలమీద పడింది దెబ్బ. యాస్పెల్ కళ్ళముందు విచిత్రమైన మెరుపులు. ప్రత్యక్షం అయ్యాయి. టూల్ బాక్స్ని క్రిందికి వదిలి గిర్రున తిరిగాడు ఆ వ్యక్తుల వైపు.అంతలోనే పడింది మరొక దెబ్బ.

కళ్ళ ముందున్న ప్రపంచమంతా రంగుల రాట్నం మాదిరి రౌండ్స్ కొడుతుండగా, రోడ్డుకు అడ్డంగా పడి పోయాడు యాస్పెల్, వెంటనే అతన్ని జీప్ లోకి చేర్చారు యిద్దరు వ్యక్తులు.

మిగిలిన యిద్దరూ అతని ట్రక్కు పెట్రోల్ టాంక్ని పగలగొట్టి అగ్గిపుల్ల అంటించారు. చిటపటమని శబ్దాలు చేస్తూ లేచాయి మంటలు. రెండు నిముషాల్లో ట్రక్కునంతా ఆక్రమించుకుని, లోడ్ చేసివున్న బార్లీ మూటల్ని తృప్తి తీరా ఆరగించటం ప్రారంభించాయి.

* * *

"గెటప్ యూ డర్టీ పిగ్..... గెటప్......!"

ఎక్కడో దూరం నుంచి వినవచ్చిన ఆ మాటల్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తూ కనులు తెరిచాడు యాస్పెల్.

ట్రక్కును ఆపమని రిక్వెస్ట్ చేసిన వ్యక్తులు కనిపించారు అతని నేత్రాలకు.

"లేవమని చెప్తుంటే వినిపించడంలేదా? గెటప్ యూ డర్టీ - -" అంటూ లాగిపెట్టి అతని డొక్కల్లో తన్నాడొక వ్యక్తి

బాధతో యాస్పెల్ కి మతిపోయింది. పళ్ళు కొరుకుతూ లేచి అతని కాలుని పట్టుకొన్నాడు. మరుక్షణం మెడ మీద పడిందొక దెబ్బ. నరాలన్నీ జివ్వుమంటుండగా ముందుకు పడిపోయాడు యాస్పెల్.

"బలం వున్నదికదా అని పిచ్చివేషాలు చేస్తే ఎముకలు విరిగిపోతాయి జాగ్రత్త....." అంటూ అతని జుట్టు పట్టుకొని పైకి ఎత్తాడు మరొక వ్యక్తి. ఆవేశంతో ఎర్రబడ్డాయి యాస్పెల్ కనులు, అటో యిటో తేల్చుకోవాలన్న కోరిక అతని అంతరంగాన్ని ఆక్రమించుకున్నది. అప్పటికే అతని చేతులు బలమైన యినుప గొలుసుల మధ్య యిరుక్కు పోయాయి కాళ్ళ చుట్టూ మెలి తిప్పి, అతని మెడను కూడా ఆ గొలుసు మధ్య బిగించేసారా వ్యక్తులు.

అదే సమయంలో అక్కడికి దూసుకు వచ్చిందొక వాన్.

"కమాన్! హర్రీ అప్!!! " అంటూ క్రిందికి దిగివచ్చి, తాళం వేసి వున్న వాన్ తలుపుల్ని తెరిచాడు దాని డ్రయివర్.

పశువును తోలినట్లు లోపలికి తోలారు యాస్పెల్ ని. తలుపులు మూసి తాళం వేశారు.

"చీకటి పడేలోగా బేస్ కి చేరుకోమని నాకు ఆర్డర్లు వచ్చాయి. మరి మీరు ఎప్పుడు వస్తారు? " యాస్పెల్ ని బంధించిన వ్యక్తుల వైపు చూస్తూ అడిగాడు వాన్ డ్రయివర్.

"కరక్టుగా చెప్పటం కష్టం పాతిక మందిని పట్టుకోవాలని మాకు ఆర్డర్లు.....ఇంతవరకు పది మందినే సేకరించగలిగాం...." అన్నాడు వాన్‌లో ఒక వ్యక్తి.

"వెల్.....విష్ యూ బెస్టాఫ్ లక్...." అంటూ వాన్ ఎక్కి ఇంజన్ ని స్టార్ట్ చేసాడు డ్రయివర్.

అది కనుచూపు మేర దాటిపోయేదాకా ఆగి తమ జీప్ వైపు అడుగులు వేసారా వ్యక్తులు నలుగురూ.

* * *

వాన్ లోపలి భాగాల్ని చూసిన మరుక్షణం మెస్సినా పట్టణంలోని మున్సిపల్ డాగ్ కారియర్ గుర్తుకు వచ్చింది యాస్పెల్‌కి.

లైసెన్స్ లేకుండా వీధుల్లో తిరిగే వూర కుక్కల్ని పట్టుకొని తీసుకుపోవటానికి వుపయోగపడుతుందది.

కుక్కలకు బదులు మనుషుల్ని పట్టుకోవటానికి వుపయోగించబడుతున్నది.....ఇది.

పట్టుబడక ముందే ఎంత గోలచేసినా..... పట్టుబడి వాన్‌లోకి నెట్టబడిన తర్వాత నిశబ్దంగా నిర్జీవంగా చూస్తూ వుంటాయి డాగ్ కారియర్‌లోకి కుక్కలు.

అదే మాదిరి డల్‌గా కనిపిస్తున్నారు ఆ వాన్‌లో కూర్చునివున్న మనుష్యులందరూ. యాస్పెల్‌తో పాటు బంధించబడిన వారందరికీ కాళ్ళు, వేతులు యినుప చైన్లమధ్య బిగుసుకొని వున్నాయి.

వాన్ తలుపులకు ఆనుకొని కూర్చుంటూ వారిని లెక్కపెట్టాడు యాస్పెల్.

మధ్య వయస్కులు పదిమంది వున్నారు. తన వయస్సు వారు ఆరుగురు. యాభై సంవత్సరాలు దాటినట్లు అనిపిస్తున్న వారు ఇరవై మంది.

మెస్సినా పట్టణానికి చుట్టు ప్రక్కల వున్న గ్రామాల నుంచే వారిని పట్టుకు రావటం సంభవించిందని వారి

ముఖాలను చూసి తెలుసుకున్నాడు యాస్పెల్. ఒకటి రెండు ముఖాల్ని ఎక్కడో చూసినట్లు కూడా అనిపించసాగింది.

"బ్రదర్ నీది ఏ వూరు? " కుతూహలాన్ని అణుచుకోలేక ప్రక్కన వున్న వ్యక్తి నిమాటల్లోకి దించటానికి ప్రయత్నించాడు.

ఆ మాట అతని నోటినుంచి వెలువడిన మరుక్షణం కిర్రుమని శబ్దంచేస్తూ ప్రక్కకు తొలగింది - వాన్ ముందు భాగంలో వున్న ఒక చిన్న తలుపు.

"మాట్లాడకుండా కూర్చోండి. నోరు తెరిచారంటే మాత్రం బాగోదు" కరుకుగా వినవచ్చింది స్టీరింగ్ ముందున్న డ్రయివర్ కంఠం.

"ఆ మాటలు యిక్కడికి వచ్చి చెప్పు...." చాలెంజి చేశాడు యాస్పెల్.

సడన్ బ్రేకుతో ఆగిపోయింది ఆ వాన్. గబగబా క్రిందికి దిగి వాన్ తలుపుల్ని తెరిచాడు డ్రయివర్ తలుపుల్ని ఆనుకొని కూర్చున్న యాస్పెల్ తల్లక్రిందులుగా దొర్లాడు బయటికి, లేచి నిలబడటానికి కూడా వ్యవధిలేక పోయింది. జుట్టు పట్టుకొని నేల కేసి కొట్టాడు ఆ డ్రయివర్. వెంట తెచ్చిన ఐరన్ రాడ్‌ని ఎత్తి యిష్టం వచ్చినట్లు బాది వదిలి పెట్టాడు.

"అతి తెలివి చూపిస్తావా బ్లడీ రోగ్.... నా మాటలకే ఎదురు చెప్తావా?" అంటూ ఎత్తి వాన్ లోకి దొర్లించి తలుపులు మూశాడు.

వాన్ తిరిగి కదలటం వరకు యాస్పెల్‌కి గుర్తువుంది, ఆ తర్వాత అంతా అంధకారం గందరగోళం.

* * *

ఎముకల్ని కొరికేటట్లు చల్లటి గాలి వీచటంతో గజగజవణుకుతూ కళ్ళు తెరిచాడు యాస్పెల్.

వాన్‌లో నుంచి ట్రాన్స్ ఫరై - పెద్ద కాంక్రీట్ గదిలోకి వచ్చినట్లు గ్రహించటానికి అతనికి ఎంతో వ్యవధి లేకపోయింది.

రెండు పెద్ద పెద్ద రంధ్రాలున్నాయి ఆ గది సీలింగ్ మీద, అతన్ని గజగజ లాడిస్తున్న చలిగాలి ఆ రంధ్రాలలో నుంచే గదిలోకి వస్తోంది. తలా ఒక మూలా ముడుచుకు కూర్చుని వున్నారు అతనితో పాటు తీసుకురాబడిన వారందరూ.

"బ్రదర్స్, మనం ఎందుకిలా బంధించబడ్డామో మీ కెవరికైనా తెలుసా? ప్రస్తుతం మనం ఎక్కడ వున్నాం?" లేచి ఒళ్ళు విరుచుకుంటూ వారిని ప్రశ్నించాడు యాస్పెల్.

సమాధానం యివ్వలేదు వారెవరూ. తమకు పట్టనట్లు తలలు ప్రక్కకు తిప్పుకున్నారు.

"నాన్సెన్స్! మూగవాళ్ళా మీరు? మాటలు రావా?" కోపంగా అన్నాడు యాస్పెల్.

అదే సమయంలో నిశ్శబ్దంగా తెరుచుకున్నాయి ఆ గది తలుపులు. ఆకుపచ్చరంగు యూనిఫాం ధరించిన వ్యక్తులు పదిమంది, బరువైన రైఫిల్స్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=657**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**